# కాంగ్రెస్, బీజేపీ మాటలు నమ్మి మోసపోవద్దు..

• రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితాఇంద్రారెడ్డి • మంత్రి సమక్షంలో పలువురు బీఆర్ఎస్‌లో చేరిక



మంత్రి సబితాఇంద్రారెడ్డి సమక్షంలో
బీఆర్ఎస్‌లో చేరుతున్న కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నాయకులు



మీర్‌పేట్ కార్పొరేషన్ పరిధిలో ఎన్నికల ప్రచారంలో
మాట్లాడుతున్న మంత్రి సబితా ఇంద్రారెడ్డి

కందుకూరు/బడంగ్‌పేట్, నవంబర్ 13 : కాంగ్రెస్, బీజేపీ పార్టీల నాయకుల మాటలు నమ్మి మోసపోవద్దని విద్యాశాఖ మంత్రి సబితాఇంద్రారెడ్డి ప్రజలకు సూచించారు. మండలంలోని దాసర్లపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నాయకులతోపాటు పలువురు గ్రామస్తులు ఆ పార్టీకి రాజీనామా చేసి మంత్రి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈసందర్భంగా మంత్రి సబితా ఇంద్రా రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పాలనలో ప్రజలకు న్యాయం జరుగలేదని, వారు తిరిగి ప్రజలను మోసం చేయడానికి వస్తున్నారని, జాగ్రతగా ఉండాలని సూచించారు. సీఎం కేసీఆర్ మైనార్టీల సంక్షేమానికి కృషి చేసినట్లు చెప్పారు. మైనార్టీలను మోసగించడానికి కాంగ్రెస్ పార్టీ కంకణం కట్టుకుందని, నమ్మితే మోసపోతారని పేర్కొన్నారు. రాష్ర్టాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన బీఆర్ఎస్ పార్టీకి పట్టం కట్టాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ బాలమణీఅశోక్ ముదిరాజ్, ఎంపీటీసీల ఫోరం మండల మహిళా అధ్యక్షురాలు ఇందిరమ్మా దేవేందర్, మైనార్టీ నాయకులు దావూద్, శ్యామ్ రాజ్, యాదయ్య, శేఖర్, సయ్యద్, నయీమ్, మిష్కిన్ గౌస్, చాన్, అన్వర్, నజీర్, నాగేశ్. వెంకటేశ్, షబ్బీర్, ఖాధర్, కృష్ణ, ఇబ్రహీం, శ్రీను, నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

**కాలనీల సంక్షేమానికి ప్రభుత్వం కృషి : మంత్రి**

మహేశ్వరం నియోజకవర్గ అభివృద్ధే తన ధ్యేయమని, కాలనీల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తున్నదని మంత్రి సబితా ఇంద్రారెడ్డి అన్నారు. సోమవారం మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి జిల్లెలగూడలోని 17వ డివిజన్, హనుమాన్‌నగర్, 4వ డివిజన్ వెంకటగిరి కాలనీల్లో ఆమె ఎన్నికల ప్రచారం చేశారు. కాలనీ వాసులు మంత్రికి సంపూర్ణ మద్దతు ప్రకటించి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. కాలనీల సంక్షేమానికి ఎంతగానో కృషి చేశానని, అభివృద్ధిని చూసి బీఆర్ఎస్‌కు ఓటు వేయాలన్నారు. సీఎం కేసీఆర్ మూడవ సారి అధికారంలోకి రాగానే రూ. 4 వందలకే గ్యాస్ సిలెండర్ అందిస్తామన్నారు. ప్రతి మహిళలకు సౌబాగ్యలక్ష్మి ద్వారా రూ 3 వేలను అందిస్తామన్నారు. రైతు బీమా మాదిరిగా 93 లక్షల తెల్ల రేషన్ కార్డుదారులకు బీమా సౌకర్యాన్ని కలిపించనున్నట్లు తెలిపారు. బడంగ్‌పేట్, మీర్‌పేట్, జల్‌పల్లి, తుక్కుగూడ పరిధిలోని 11 చెరువులను రూ. 40 కోట్లతో సుందరీకరిస్తున్నట్లు చెప్పారు. నియోజకవర్గంలో అనేక అభివృద్ధి పనులు పూర్తి చేశామని, కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ తీగల విక్రం రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు అర్కల కామేశ్‌రెడ్డి, కార్పొరేటర్లు భూపాల్‌రెడ్డి, రాజేందర్‌రెడ్డి, అంజయ్య, బండి మీనా నాగేశ్ తదితరులు పాల్గొన్నారు.

**మంత్రి సబితాఇంద్రారెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన బీజేపీ, ఆటోయూనియన్ నాయకులు**

మహేశ్వరం : బీఆర్ఎస్ హయాంలోనే రాష్ట్రంలో సుపరిపాలన లభిస్తుందని పార్టీ అభ్యర్థి, విద్యాశాఖ మంత్రి సబితాఇంద్రారెడ్డి అన్నారు. సోమవారం మహేశ్వరం బీజేవైఎం నాయకుడు రమేశ్ తన అనుచరులతో కలిసి బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు మినాజ్ పటేల్ ఆద్వర్యంలో 16 మంది ఆటో యూనియన్ నాయకులు మంత్రి సబితా ఇంద్రారెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. మంత్రి వారికి గులాబీ కండువాలను కప్పి బీఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. నియోజకవర్గం ప్రజలు అభివృద్ధిని కోరుకుంటున్నారని, బీఆర్ఎస్‌తోనే సబ్బండ వర్గాల సంక్షేమం జరుగుతుందన్నారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలో సంక్షేమ ఫలాలు రాజకీయాలకు అతీతంగా లబ్ధిచేకూరుతున్నదని పేర్కొన్నారు. కష్టాల కాంగ్రెస్‌ను ప్రజలు నమ్మే స్థితిలో లేరని అన్నారు. రాబోయేది బీఆర్ఎస్ ప్రభుత్వమే నని ఆమె పేర్కొన్నారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలోనే నియోజక వర్గం అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతుందని అన్నారు. నియోజక వర్గం ప్రజలు అభివృద్ధికి పట్టం కట్టాలని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా కారు గుర్తుపై మీ అమూల్యమైన ఓటు వేసి నన్ను గెలిపించాలని ఆమె తెలిపారు. బీఆర్ఎస్ పార్టీలో చేరిన వారికి ఎల్లపుడు సముచిత స్థానం కలిపించబడుతుందని అన్నారు. పార్టీలో చేరిన వారు ఎస్‌కే సలీం, లడ్డు ఆన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎస్‌కే ఆజాం తదితరులు పాల్గొన్నారు.



మంత్రి సబితా ఇంద్రారెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన
బీజేవైఎం నాయకుడు రమేశ్, ఆటోయూనియన్ నాయకులు

# బీఆర్ఎస్‌తోనే మహేశ్వరం సమగ్రాభివృద్ధి



మహేశ్వరంలో ఇంటింటి ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ మహేశ్వరం నియోజకవర్గ
నాయకుడు కరోళ్ల చంద్రయ్యముదిరాజ్, దుడ్డు క్రిష్ణయాదవ్, తదితరులు



కొత్తూరులో ప్రచారం చేస్తున్న మాజీ ఎంపీపీ శోభాఈశ్వర్‌గౌడ్, తదితరులు

మహేశ్వరం/కందుకూరు, నవంబర్ 13: బీఆర్ఎస్‌తోనే మహేశ్వ రం నియోజకవర్గ అభివృద్ధి సాధ్యమని బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు కరోళ్ల చంద్రయ్య ముదిరాజ్ అన్నారు. సోమవారం మహేశ్వరంలోని 14వ వార్డులో బీఆర్ఎస్ అభ్యర్థి మంత్రి సబితాఇంద్రారెడ్డిని గెలిపించాలని ఆయన గ్రామ శాఖ అధ్యక్షుడు దుడ్డు క్రిష్ణ యాదవ్‌తో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్రయ్య ముదిరాజ్ మాట్లాడుతూ.. నియోజకవర్గంలో రాత్రింబవళ్లు నిద్రహారాలు మాని మంత్రి అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తున్నారని అన్నారు. మహేశ్వరం మరింత అభివృద్ధి జరగాలంటె ప్రజలు బీఆర్ఎస్ పార్టీని బలపర్చాలని కోరారు. కారు గుర్తుకు ఓటు వేసి మత్రిని భారీ మెజారిటీతో మరోసారి గెలిపించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో పీఏసీఎస్ డైరెక్టర్ పొల్కం బాలయ్య, నాయకులు మునగపాటి నవీన్, సంజయ్ దేశ్‌ముఖ్, రాజేశ్, కార్తిక్, సంజీవ, దిద్దెల అశోక్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

**సబితాఇంద్రారెడ్డిని గెలిపించాలి**

బీఆర్ఎస్ అభ్యర్థి, విద్యాశాఖ మంత్రి సబితాఇంద్రారెడ్డిని అత్యధిక మోజార్టీతో గెలిపించాలని మాజీ ఎంపీపీ వట్నాల శోభాఈశ్వర్‌గౌడ్ ప్రజలను అభ్యర్థించారు. సబితాఇంద్రారెడ్డి గెలుపు కోసం మండలంలోని కొత్తూరు, కొత్తగూడ, గపూర్‌నగర్ గ్రామాల్లో ఇంటింటికి వెళ్లి ఆమె ప్రచారం చేశారు. ప్రభుత్వ పథకాలను వివరించి కారు గుర్తుకు వేయాలని కోరారు. మంత్రి సబితా ఇంద్రారెడ్డి ఎంతో అభివృద్ధి చేశారని, మరింత అభివృద్ధి చేయడానికి మరోసారి గెలిపించాలని అభ్యర్థించారు.

అదేవిధంగా దన్నారం గ్రామంలో మార్కెట్ చైర్మన్ సురుసాని సురేందర్‌రెడ్డి సబితాఇంద్రారెడ్డి గెలుపు కోసం ఇంటింటి ప్రచారం చేశారు. మంత్రి విజయం ఖాయమని చెప్పారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు గంగాపురం లక్ష్మీనర్సింహారెడ్డి, పార్టీ మహిళా మండలాధ్యక్షురాలు, ఎంపీటీసీ తాండ్ర ఇందిరమ్మా దేవేందర్, డైరెక్టర్ పాండు, శేఖర్‌రెడ్డి, కరుణాకర్‌రెడ్డి, మేఘనాద్‌రెడ్డి. సోషల్ మీడియా కన్వీనర్ బొక్క దీక్షిత్ రెడ్డి, బర్కం వెంకటేశ్, వార్డు సభ్యులు పాల్లొన్నారు.

## ప్రత్యంగిరా ఆలయంలో కుర్తాళం పీఠాధిపతి



దీపావళి పూజల్లో పాల్గొన్న సిద్ధేశ్వరానంద భారతిస్వామి,
రమ్యానందభారతి స్వామి

ఆర్కేపురం, నవంబర్ 13 : ఆర్కేపురం డివిజన్‌లోని ప్రత్యంగిరాదేవి ఆలయంలో కుర్తాళం పీఠాధిపతి జగద్గురువు సిద్ధేశ్వరానంద భారతి మహాస్వామి, శ్రీశక్తి పీఠాధీశ్వరి రమ్యానంద భారతి స్వామి దివ్య సమక్షంలో దీపావళి వేడుకలు ఘనంగా జరిగాయి. వేలాది మంది భక్తులు సిద్ధేశ్వరానంద భారతి మహాస్వామిని దర్శించుకొని ఆశీస్సులు పొందారు. ఆలయ సెక్రటరీ మునిపల్లె శ్రీనివాస్, సువర్ణలత దంపతులు వారిని పూర్ణ కుంభంతో స్వాగతించారు. ప్రత్యంగిరా అమ్మవారికి జరిగిన మహా నక్షత్ర హారతుల్లో వారు పాల్గొన్నారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. ఈ నెల 18 వరకు ఆలయంలో భక్తులకు దర్శనం కల్పిస్తారని ఆలయ సెక్రటరీ చెప్పారు. భక్తులకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.

## బీఆర్ఎస్‌లో చేరిక



కొత్తూరులో మార్కెట్ చైర్మన్ సురుసాని సురేందర్‌రెడ్డి సమక్షంలో
బీఆర్ఎస్‌లో చేరిన నాయకులు

కందుకూరు, నవంబర్ 13 : అభివృద్ధి, సంక్షేమానికి బీఆర్ఎస్ ప్రభుత్వం పాటుపడుతున్నదని మార్కెట్ చైర్మన్ సురుసాని సురేందర్‌రెడ్డి తెలిపారు. మండలంలోని కొత్తూరు గ్రామానికి చెందిన వివిధ పార్టీల నాయకులు మార్కెట్ చైర్మన్ సురేందర్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ ఉజ్వల భవిష్యత్ ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై అనేకమంది పార్టీలో చేరుతున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు గంగాపురం లక్ష్మీనర్సింహారెడ్డి, డైరెక్టర్ పొట్టి ఆనంద్, మాజీ డైరెక్టర్ పారిజాతం, స్వామి, రాజుగౌడ్, రవి కుమార్‌రెడ్డి, దయానంద్, నవీన్, రవితేజ, విజయ్, ప్రభాకర్, వెంకటేశ్, నవీన్ కుర్మ, వెంకటేశ్, బన్నీ, ప్రభాకర్, శివగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## బ్రాహ్మణ సంఘాల ఐక్యవేదిక సమావేశం



సోమవారం ఆర్కేపురం డివిజన్ గ్రీన్‌హిల్స్ కాలనీలోని బీఆర్ఎస్ కార్యాలయంలో ఆ పార్టీ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి మురుకుంట్ల అరవింద్‌శర్మ ఆధ్వర్యంలో బ్రాహ్మణ సంఘాల ఐక్యవేదిక సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఆయాచితం శ్రీధర్ పాల్గొని మాట్లాడారు.

– ఆర్కేపురం, నవంబర్ 13

## భక్తిశ్రద్ధలతో గ్యార్వీ వేడుకలు



మహేశ్వరం, నవంబర్ 13: మండలంలోని మన్‌సాన్‌పల్లి గ్రామంలో సోమవారం ముస్లింలు గ్యార్వీ పండుగను భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకుడు కౌశిక్‌రెడ్డి, బీసీ సెల్ నియోజకవర్గం అధ్యక్షుడు మల్లేశ్‌యాదవ్, సర్పంచ్ కందిఅరుణారమేశ్, ఉపసర్పంచ్ నర్సింహయాదవ్, వక్ఫ్‌బోర్డు మాజీ చైర్మన్ ఎంఏ సమీర్, కోఆప్షన్ సభ్యుడు సయ్యద్ ఆదిల్ అలీ, పీఏసీఎస్ డైరెక్టర్ ప్రభాకర్, వార్డు సభ్యుడు నజీర్ పాషా, నాయకులు పాల్గొన్నారు.